క్లుప్తంగా

పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ కేంద్రం ప్రారంభం



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌లో శనివారం ఆధార్ కేంద్రం ప్రారంభమైందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలశాఖ అధికారులు తెలిపారు. గత నెలలో డిల్లీలోని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియాకు మద్నూర్‌కు చెందిన బీజేపీ సోషల్ మీడియా పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ తమ్మెవార్ అజయ్ కలిసి మద్నూర్‌లోని తపాలశాఖ కార్యాలయంలో ఆధార్ కేంద్రం, బిచ్కుంద, జుక్కల్ మండల కేంద్రాల్లో నూతన తపాల భవనం మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. దీంతో మద్నూర్ పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

గీతకార్మికులు కలసిమెలిసి ఉండాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి): గీతకార్మికులు కలసిమెలిసి ఉండి కల్లుదుకాణాలను నడిపించాలని ఎక్సైజ్ సీఐ మధుసూదన్ అన్నారు. మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద శనివారం గీతకార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతకొన్ని రోజుల నుంచి గ్రామంలోని ముస్తెదారులు చిన్నపాటి గొడవలు చేసూకుంటూ కల్లును సక్రమంగా విక్రయించలేదన్నారు.ఈ విషయమై తన దృష్టికి వచ్చిందని ఇక నుంచి ఎలాంటి గొడవలు పెట్టుకోవద్దని ఇరువర్గాలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. గీతాకార్మికులకు ప్రభుత్వం అందజేసే పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ దీపిక, కానిస్టేబులు, సిబ్బంది, ముస్తెదారులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో శనివారం మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానసిక వైద్యనిపుణులు రమణా మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలో మానసిక ఆరోగ్యంపై, అవగాహన లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాంటి వారికి ప్రత్యేక చికిత్స ద్వారా, కౌన్సిలింగ్ ద్వారా నయం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేఖ, రాహుల్ కుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బొమ్మన్‌దేవ్‌పల్లి వాసికి డాక్టరేట్



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని బొమ్మన్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన సౌమ్యకు డాక్టరేట్ రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగంలో అన్నామలై యూనివర్సిటీ నుంచి ఆమె డాక్టరేట్ సాధించారు. 'బిహేవియర్ అనాలసిస్ ఆఫ్ హ్యూమన్ అండ్ యానిమల్స్ యూజింగ్ డీప్ లర్నింగ్‌పై పరిశోధన గ్రంథం సమర్పించారు. యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ వైదేహి పర్యవేక్షణలో తీసెస్ చేశారు. సౌమ్య ప్రస్తుతం హైదారబాద్‌లోని స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

బహుజనుల పక్షాన నిలిచే పార్టీ బీఎస్పీ



కామారెడ్డి అర్బన్: ఎల్లారెడ్డి, భిక్కనూర్ మండలాలకు చెందిన బి.ప్రభుదాస్, ఎస్.దినేష్‌లు బీఎస్పీలో చేరగా వారికి జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్ కండువాలు కప్పి ఆహ్వానించారు. బహుజనుల పక్షాన నిలిచే ఏకైక పార్టీ బీఎస్పీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు జి.ప్రవీణ్, శేర్ల శివ సాయి, పీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు



బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో..



ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో..

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి



భిక్కనూరులో ..



దోమకొండలో ..

- యువత ఆదర్శంగా తీసుకోవాలి
- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

సాక్షి నెట్ వర్క్ : మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బాన్సువాడ మున్సిపాలిటీ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి పోచారం నివాళులు అర్పించారు. దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన చూపిన బాటలోనే నడవాలన్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, నియోజకవర్గాల్లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులు అర్పించారు.



బాన్సువాడలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి



బాన్సువాడ రూరల్: బోర్లంలో..



నాగిరెడ్డిపేట: గోపాల్‌పేటలో..



ఎల్లారెడ్డిరూరల్: లింగారెడ్డిపేటలో..



తాడ్వాయి మండలపరిషత్ కార్యాలయంలో..



బిచ్కుందలో..



నిజాంసాగర్ : కోమలంచ గ్రామ పంచాయతీ వద్ద..



నస్రుల్లాబాద్ బస్టాండ్ ప్రాంగణంలో..

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



కామారెడ్డి టౌన్: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఏఎస్ఐ రంగారావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని వీక్లీమార్కెట్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డులో ప్రధాన చౌరస్తాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా అపరిచితులు ఫోన్ చేస్తే బ్యాంక్ వివరాలను, ఓటీపీ చెప్పవద్దన్నారు. లోన్‌యాప్‌లు, ఆన్‌లైన్‌లో రుణాల జోలికి వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్, లింగం, తిరుపతి, శ్రీనివాస్, రాజు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తుంది



లింగంపేట: తెలంగాణలో పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వమే సన్నబియ్యం అందిస్తుందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ అన్నారు. శనివారం ఆయన లింగంపేట మండల కేంద్రంలో మాట్లాడారు. కరోనా సమయం నుంచి 5 కిలోల బియ్యం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉంచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు సైతం కేంద్రం ప్రభుత్వమే ఖర్చులు భరిస్తుందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, విష్ణు, రాజారాం బాలయ్య, పోశెట్టి, రజినీకాంత్, అనిల్‌కుమార్, భీమయ్య, సంతోష్, జయరాం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



బండపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



కుర్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

పిట్లం/మద్నూర్(జుక్కల్): పంట చివరిగింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. మండలంలోని బండపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. చిల్లర్గి సొసైటీ చైర్మన్ శపథంరెడ్డి జొన్నల కొనుగోలుకు అనుమతి ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్లు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. డోంగ్లీ మండలం కుర్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేశ్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపీ ఏపీఎం రవీందర్, ఏఈవో అంజూమ్, మహిళ సంఘాల సభ్యులు, గజు దేశాయ్, నగేష్ పటేల్, ఉమాకాంత్ పటేల్, డాక్టర్ రాజేందర్, రైతులున్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



ఎల్లారెడ్డిలో పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజాంసాగర్/లింగంపేట/తాడ్వాయి/దోమకొండ/నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డి : రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని లింగంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ అన్నారు. శనివారం పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. లింగంపేటలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. తాడ్వాయి మండలం కరడ్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. దోమకొండ మండలం సంఘమేశ్వర్, గొట్టిముక్కుల గ్రామాల్లో పార్టీ నాయకులు ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీచౌక్ వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. నాగిరెడ్డిపేట మండలం బొల్లారంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులతో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌కు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేశారు. మహమ్మద్ నగర్ మండలం కోమలంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళితవాడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జుక్కల్ మండలం ఖండేబల్లూరు గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను నిర్వహించారు. ఈకార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఖండేబల్లూర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

'స్థానిక' ఎన్నికల్లో విజయం సాధించాలి

- ఎన్నికలకు బీజేపీ కార్యకర్తలు సన్నద్ధం కావాలి
- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేవీఆర్

కామారెడ్డి టౌన్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు, కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధం కావాలన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాజారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో, వార్డుల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించాలన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఇప్పటి నుంచే ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థులు గెలుస్తారని చెప్పారు. స్థానిక సంస్థల్లో గెలుపే పార్టీ బలాన్ని నిరూపిస్తుందని ఇందుకోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు విపుల్ జైన్, అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, నాయకులు సంధ్య, వేణు, బాల్‌రాజు, నేహాల్, శ్రీకాంత్, సంతోష్ రెడ్డి, చారి, భరత్, శ్రీనివాస్, నరేందర్, శ్రీధర్, సంపత్, రమేష్, ప్రవీణ్, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ధ్వజస్తంభ నిర్మాణానికి విరాళం అందజేత



రామారెడ్డి : సీతారామచంద్రస్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ఏర్పాటుకు రెడ్డి పేట మాజీ సర్పంచ్ మద్దికుంట నర్సాగౌడ్ దంపతులు ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులకు శనివారం రూ.70 వేల విరాళం అందజేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రంగు రవీందర్‌గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గాండ్ల నర్సింలు, ఉపాధ్యక్షుడు చిన్న శంకర్‌గౌడ్, ఆకుల గంగారాజం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అఖండ హరినామ సప్తాహం

బాన్సువాడ రూరల్: మండలంలోని కోనాపూర్ గ్రామంలోని రుక్మిణీ విఠలేశ్వర మందిరంలో అఖండ హరినామ సప్తాహం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈనెల 2న సప్తాహ ప్రారంభం కాగా శనివారం చైతన్య మహరాజ్ ఆధ్వర్యంలో భజన, సంకీర్తనలు కొనసాగాయి.

ఆంజనేయ మహా మండల పూజ



నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని దుర్కి గ్రామంలో శనివారం ఆంజనేయ మహా మండల పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లారం ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్ పాల్గొని భక్తులకు ప్రవచనాలు చేశారు. హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు చేశారు. హనుమాన్ స్వాములకు భిక్ష నిర్వహించారు.

ఎల్లారెడ్డిలో బగళాముఖి జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డి: పట్టణంలోని బగళాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చైత్రమాసం అష్టమిని పురస్కరించుకుని అమ్మవారికి జ్యోతిష్య పండితులు క్రాంతిపటేల్ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

శబరిమాత ఆశ్రమంలో మహాచండీహోమం



చండీహోమం నిర్వహిస్తున్న వేదపండితులు



పాల్గొన్న భక్తులు

- ఘనంగా శబరిమాత బ్రహ్మలీనవార్షికోత్సవం
- భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శ్రీశబరిమాత ఆశ్రమంలో శనివారం 25వ శబరిమాతబ్రహ్మలీన వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు శబరిమాతకు అభిషేకం, జ్యోతిప్రజ్వలన, గోపూజ, ధ్వజారోహణంతో ఈ ఉత్సవాలను ప్రారంభించారు. శ్రీ మాధవానంద సరస్వతీస్వామీ, వేదపండితుడు పురాణం మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో గణపతిపూజ, రుద్రచండీ కలశస్థాపన, అగ్ని ప్రతిష్ఠ , రుద్రసహిత మహాచండీహోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన 500మందికి పైగా భక్తులు కాలినడకన వచ్చారు. ఈ ఉత్సవాలకు సుమారు సుమారు ఐదు లక్షల మందిభక్తులు వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అందంగా అలంకరించిన రథాన్ని సాయంత్రం శబరి మాత ఆశ్రమం నుంచి కామారెడ్డి -ఎల్లారెడ్డి ప్రధాన రహదారి మీదుగా పాతబస్టాండ్ వరకు ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రేపు మాధవానంద స్వామీ సరస్వతి రాక

ఎల్లారెడ్డి: పట్టణంలోని రామాలయానికి సోమవారం తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామీ సరస్వతి రానున్నట్లు భక్తబృందం సభ్యులు శనివారం తెలిపారు. సోమవారం రామాలయంలో స్వామి వారి ప్రవచన కార్యక్రమంతో పాటు రాముల వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆక్యుపంక్చర్, నేచురోపతి చికిత్సలు



కామారెడ్డి అర్బన్ : ఆక్యుపంక్చర్ (సూదులు గుచ్చడం ద్వారా వైద్యం), నేచురోపతి (ప్రకృతి వైద్యం) వైద్యంతో ఎలాంటి మొండి వ్యాధులైన తగ్గించుకోవచ్చని వైద్యులు పెద్ది వీణ, హరిధర్, రుక్మిణి, సబితలు అన్నారు. శనివారం స్థానిక గంజ్ ధర్మశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఆక్యుపంక్చర్, నేచురోపతి చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో శిబిరం సమన్వయకర్త అర్వపల్లి రమేష్, గంజ్ వర్తక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని మీసాన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఎంపీవో ప్రకాష్ శనివారం పరిశీలించారు. ఉపాధిహామీ నిధులతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని ఎంపీవో నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులున్నారు.

పట్టాపాసు పుస్తకాలు ఇప్పించాలని వినతి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పోచారం గ్రామశివారులోని భూములకు పట్టాపాసుపుస్తకాలు ఇప్పించాలని పోచారం కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఆయన కలిశారు. గ్రామంలోని ఎల్లమ్మ గుడి నుంచి ప్రాజెక్టుకు దారి వెళ్లే దారిలో బతుకమ్మ మెట్లు నిర్మించాలని, గంగమ్మ గుడి వద్ద తాగునీటి సౌకర్యార్థం బోరుమోటారు ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని కిరణ్‌కుమార్ తెలిపారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

రుద్రూర్: పోతంగల్ మండలం సుంకిని గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హన్మంతు ప్రారంభించారు. ఐకేపీ సీసీ సాయిబాబా, మహిళ సమాఖ్య సభ్యులు, రైతులు పాల్గొన్నారు.